"మధురమైన పిల్లలూ - యోగేశ్వరుడైన తండ్రి మీకు రాజయోగాన్ని నేర్పించడానికి వచ్చారు, ఈ యోగము ద్వారానే మీరు వికర్మాజీతులుగా అయి భవిష్యత్తులో విశ్వ మహారాజు-మహారాణిగా అవుతారు"

ప్రశ్న:- వికర్మల నుండి రక్షించుకునేందుకు ఏ ప్రతిజ్ఞను గుర్తుంచుకోవాలి?

జవాబు:- నాకు ఒక్క శివబాబా తప్ప ఇంకెవ్వరూ లేరు. ఒక్క తండ్రి పట్ల సత్యమైన ఆత్మిక ప్రేమను ఉంచుకోవాలి. ఈ ప్రతిజ్ఞ గుర్తున్నట్లయితే వికర్మలు జరగవు. మాయ దేహాభిమానంలోకి తీసుకొచ్చి తప్పుడు కర్మలు చేయిస్తుంది. బాబా వస్తాదు, వారిని స్మృతి చేసి మాయతో పూర్తిగా యుద్ధం చేసినట్లయితే ఓటమి కలగజాలదు.

ప్రశ్న:- తమ పిల్లలపై తండ్రికి ఏ ఆశ ఉంది?

జవాబు:- ఏ విధంగానైతే లౌకిక తండ్రి - నేను పిల్లలను ఉన్నతంగా చదివించాలి అని కోరుకుంటారో, అదే విధంగా అనంతమైన తండ్రి కూడా - నేను నా పిల్లలను స్వర్గము యొక్క ఫరిశ్తాలుగా చేయాలనుకుంటున్నాను అని అంటారు. పిల్లలు కేవలం నా శ్రీమతంపై నడిచినట్లయితే శ్రేష్ఠంగా అవుతారు.

గీతము:- భాగ్యాన్ని మేల్కొలుపుకొని వచ్చాను... (తక్దీర్ జగాకర్ ఆయీ హూ...)

ఓం శాంతి. మేము మా కొత్త భాగ్యాన్ని తయారుచేసుకోవడానికి ఇక్కడకు వచ్చాము అని మధురాతి-మధురమైన పిల్లలకు తెలుసు. ఎవరి వద్దకు? యోగేశ్వరుని వద్దకు, నేర్పించేటువంటి ఈశ్వరుని వద్దకు. దీనిని రాజయోగము అని అంటారు. ఈశ్వరుడు యోగాన్ని నేర్పిస్తారు, ఏ యోగమును? హఠయోగమైతే అనేక రకాలుగా ఉంటుంది. ఇది దైహికమైన యోగము కాదు. సన్యాసులది తత్వయోగము, బ్రహ్మయోగము. వారికి ఈశ్వరుడు యోగాన్ని నేర్పించరు. పరమపిత పరమాత్మ మనకు మళ్ళీ కల్పక్రితం వలె రాజయోగాన్ని నేర్పిస్తారని పిల్లలైన మీకు తెలుసు. సన్యాసులు ఎప్పుడూ ఈ విధంగా అనరు. ఈ యోగాన్ని కల్పక్రితం కూడా నేర్పించాను మరియు ఇప్పుడు కూడా నేర్పిస్తున్నాను. పిల్లలైన మీరు అనవచ్చు, ఆ హఠయోగులు రాజయోగాన్ని నేర్పించలేరు. మనకు నేర్పించేవారు శివబాబా, వారిని యోగేశ్వరుడు అని అంటారు. మనుష్యులు పొరపాటున శ్రీకృష్ణుడిని యోగేశ్వరుడు అని అంటారు. శ్రీకృష్ణుడు సత్యయుగ రాకుమారుడు, అక్కడ యోగం యొక్క విషయమే ఉండదు. ఇది చాలా మంచి పాయింట్, అర్థం చేయించే విధానాన్ని నేర్చుకోండి. యుక్తిగా అర్థం చేయించడం జరుగుతుంది. మీదంతా యోగంపైనే ఆధారపడి ఉంది, ఎంతగా యోగంలో ఉంటారో అంతగా వికర్మాజీతులుగా అవుతారు. భారత్ యొక్క ప్రాచీన యోగము ఎంతో ప్రసిద్ధమైనది. ఈ రాజయోగాన్ని పరమపిత పరమాత్మ తప్ప ఇంకెవ్వరూ నేర్పించలేరు అందుకే వీరి పేరు యోగేశ్వరుడు. ఈశ్వరుడే రాజయోగాన్ని నేర్పిస్తారు. దేని కోసం రాజయోగము నేర్పిస్తారు? భారత్ కు రాజ్యాన్ని ఇస్తారా ఏమిటి? అలా కాదు, ఇది కేవలం భారత్ యొక్క విషయము కాదు. పిల్లలైన మిమ్మల్ని మొత్తం విశ్వానికి యజమానులుగా చేయడానికి రాజయోగాన్ని నేర్పిస్తారు. ఈ లక్ష్యము-ఉద్దేశ్యము స్పష్టంగా ఉంది. అయితే, ఏదో చిన్న ఖండముపై రాజ్యం చేస్తారు, విశ్వం పైనైతే చేయరు కానీ విశ్వానికి యజమానులు అని అనడం జరుగుతుంది.

కొత్త ప్రపంచం కోసం మనం భాగ్యాన్ని తయారుచేసుకుని వచ్చామని పిల్లలైన మీకు తెలుసు. మొత్తం విశ్వము కొత్తగా అవుతుంది. రాజధాని భారత్. మీ కొత్త విశ్వంలో కూడా రాజధానిగా ఢిల్లీ ఉంటుంది. దానికి పరిస్తాన్ అన్న పేరు ఉంటుంది. మీరు జ్ఞాన ఫరిశ్తాలు. జ్ఞాన సాగరునిలో మునకలు వేసి మనుష్యుల నుండి మారి స్వర్గము యొక్క ఫరిశ్తాలుగా అవుతారు. ఇది మాన సరోవరం కదా. అక్కడ స్నానం చేయడంతో మనుష్యులు ఫరిశ్తాలుగా అవుతారని అంటారు. మీరు స్వర్గం యొక్క ఫరిశ్తాలుగా అవ్వడానికి ఇక్కడకు వచ్చారు. మీరు రాజ్యాధికారాన్ని తీసుకుంటారు. మీ వద్ద నగలు మొదలైనవి అనేకముంటాయి. మీరు అంటారు మేము రాజయోగాన్ని నేర్చుకుంటాము, తద్వారా మేము భవిష్యత్తులో మహారాజు-మహారాణిగా అవుతాము. కానీ ఒకవేళ శ్రీమతంపై మంచి రీతిలో నడుచుకున్నట్లయితే, అలా అవుతారు. ప్రజల్లోకి వెళ్ళేవారిని ఫరిశ్తాలు అంటారని అనుకోకండి, అలా కాదు. శ్రీమతంపై దైవీ గుణాలను ధారణ చేయాలి. లౌకిక తండ్రికి పిల్లలపై మోహం ఉంటుంది కావున పిల్లలను ఉన్నతంగా చదివించాలి అని అంటారు. ఈ తండ్రి కూడా - వీరిని పూర్తిగా స్వర్గం యొక్క ఫరిశ్తాలుగా చేయాలని అంటారు. శ్రీమతంపై ఎంతగా నడుచుకుంటారో అంతగా శ్రేష్ఠంగా అవుతారు. ఇందులో ఏ కష్టము లేదు. షావుకార్లకు వినడానికి తీరిక లభించదు, కేవలం పేదవారికి మాత్రమే

తీరిక లభిస్తుంది. మీకు ఉన్నంత తీరిక ఇంకెవరికీ లేదు, ఎవరికైతే జంజాటాలు ఎక్కువగా ఉంటాయో, వారికి యోగం కుదరదు.

ఈరోజు బాబా కుమార్తెను ఈ విధంగా అడిగారు - మనం ఎవరి రథానికి సేవ చేస్తున్నామో మీకు తెలుసా? గుర్రాన్ని సంభాళించేవారు - మేము ఫలానా సాహెబ్ యొక్క గుర్రాన్ని సంభాళిస్తున్నామని భావిస్తారు. ఇది ఎవరి రథము అనేది మీకు కూడా తెలుసు. ఒకవేళ శివబాబాను స్మృతి చేస్తూ మీరు ఈ రథానికి సేవ చేసినట్లయితే మీరు ఎంతో మంది కన్నా మంచి పదవి పొందగలరు. ఇది రథము, స్మృతి అయితే శివబాబాను చేయాలి. ఇది గుర్తున్నా సరే నావ తీరానికి చేరుకోగలదు. బాబా ఎక్కడి కోసము రాజయోగాన్ని నేర్పిస్తారు? భవిష్య కొత్త ప్రపంచం కోసము, మరియు సంగమంలో నేర్పిస్తారు. శ్రీకృష్ణుడు రాజయోగం ఎలా నేర్పిస్తారు? వారైతే సత్యయుగీ రాజ్యంలో ఉండేవారు, కానీ ఆ రాజ్యాన్ని ఎవరు స్థాపించారు? తండ్రి. ప్రాచీన దేవీ-దేవతలను ఈ విధంగా ఎవరు తయారుచేసారు? రాజయోగం ఎవరు నేర్పించారు? వారు శ్రీకృష్ణుడి పేరు తీసుకుంటారు. తండ్రి అంటారు - నేను పిల్లలైన మీకు ఇప్పుడు నేర్పిస్తున్నాను. మీరు భవిష్య కొత్త ప్రపంచంలో ఉన్నత పదవిని పొందేందుకు భాగ్యాన్ని మేల్కొలుపుకొని వచ్చారు. తండ్రి అంటారు - నన్ను స్మృతి చేసినట్లయితే పవిత్ర ప్రపంచానికి యజమానులుగా అవుతారు, ఇంకే ఉపాయము లేదు. ఒక వైపు పతిత-పావనా రండి అని స్మృతి చేస్తారు. మరొకవైపు నదులను పతిత-పావని... అని అంటారు. ఎంత పొరపాటు, విషయం చిన్నదే కానీ మనుష్యుల కళ్ళు తెరిపించాలి. తండ్రి వచ్చినప్పుడు - పతిత-పావనుడను నేను అని అర్థం చేయిస్తారు. నేనే మీకు జ్ఞాన స్నానం చేయించి పావనంగా తయారుచేస్తాను. ఇది పతిత ప్రపంచము. సన్యాసులు అనేక రకాల యోగాలను నేర్పిస్తారు. కానీ రాజయోగాన్ని నేర్పించేవాడిని నేను ఒక్కడినే. పరమపిత పరమాత్మనే పతిత-పావనుడు అని అంటారు. వారిని ఎంతగా స్మృతి చేయాలి, అలాగే నడవడిక కూడా బాగుండాలి. మనం 16 కళల సంపూర్ణులుగా అవుతాము. ఆహార-పానీయాలు శుద్ధంగా ఉండాలి. కొందరు వెంటనే ధారణ చేస్తారు. క్షణములో జీవన్ముక్తి అని అంటూ ఉంటారు. ఒక్క జనకుడు మాత్రమే ఏమైనా ఉంటారా. ఒక్కరి ఉదాహరణ ఇవ్వడం జరుగుతుంది. ఒక్క ద్రౌపది మాత్రమే ఏమైనా ఉంటారా, అందరి పరువును కాపాడుతారు. స్త్రీ-పురుషులు ఇరువురు పతితులుగా అవ్వడం నుండి రక్షిస్తారు. గీతలో శ్రీకృష్ణుని పేరును రాసేసారు. ఈ సమయంలో పిల్లలైన మీరు ఏదైతే చేస్తారో, అది భక్తిలో స్మృతిచిహ్నంగా అవుతుంది. శివబాబాకు ఎంత పెద్ద మందిరము ఉంది. ఎవరైతే సేవ చేస్తారో, వారి పేరు ప్రఖ్యాతమవుతుంది. మీ దిల్వాడా మందిరం ఏక్యురేట్ స్మృతిచిహ్నము. కింద తపస్సు చేస్తున్నారు, పైన రాజ్యం యొక్క చిత్రాలు ఉన్నాయి. ఇప్పుడు మీరు స్వర్గానికి యజమానులుగా అవ్వడానికి తండ్రితో యోగం జోడిస్తున్నారు. స్వర్గాన్ని కూడా స్మృతి చేస్తారు. ఎవరైనా మరణిస్తే స్వర్గస్థులయ్యారు అని అంటారు, కానీ స్వర్గము ఎక్కడ ఉంది, ఇది ఎవరికీ తెలియదు. భారత్ స్వర్గముగా ఉండేది అని అనుకుంటారు, మళ్ళీ పైన ఉంది అని అంటారు. తండ్రి అర్థం చేయిస్తారు - క్షణంలో జీవన్ముక్తి అని అంటూ ఉంటారు. అయినా జ్ఞాన సాగరుడు అనే అంటారు. అడవిని కలముగా చేసినా, సాగరాన్ని సిరాగా మార్చినా... కానీ అది తరగదు, అంతిమం వరకు కొనసాగుతుంది. కావున శ్రమించాల్సి ఉంటుంది కదా. క్షణం యొక్క విషయము అన్నా కూడా అది సరైనదే. తండ్రిని తెలుసుకున్నారు, కావున తండ్రి యొక్క వారసత్వము - జీవన్ముక్తి. దానితోపాటు చక్రం ఎలా తిరుగుతుంది, ధర్మాలు ఎలా స్థాపన అవుతాయి అన్నది అర్థం చేయించడం జరుగుతుంది. అర్థం చేయించాల్సిన విషయాలు ఎన్ని ఉన్నాయి. దానితోపాటు బాబాను స్మృతి చేయండి, వారసత్వాన్ని స్మృతి చేయండి. మీరు స్మృతి చేస్తారు, మేము విశ్వ రాజ్యాధికారాన్ని తీసుకుంటున్నాము అని నిశ్చయం కూడా ఏర్పరచుకుంటారు. మరి ఎందుకు మర్చిపోతారు? బాబా అంటారు - ఎంతగా స్మృతి చేస్తారో, అన్ని వికర్మలు వినాశనమవుతాయి, కర్మాతీత అవస్థ ఏర్పడటానికి సమయం పడుతుంది. కర్మాతీత స్థితి ఏర్పడితే ఇక మీరు ఇక్కడ ఉండలేరు. పిల్లలకు సంవత్సరాలుగా అర్థం చేయిస్తూ ఉంటారు - విషయం చాలా సహజమైనది. అల్ఫ్ మరియు బే, చక్రం యొక్క రహస్యాన్ని కూడా బాబా అర్థం చేయిస్తారు. బుద్ధిలోకి పూర్తి రహస్యం వచ్చినట్లయితే, అప్పుడు ఇతరులకు కూడా అర్థం చేయించాల్సి ఉంటుంది. మొత్తం వృక్షమంతా బుద్ధిలోకి వచ్చేస్తుంది. తండ్రి నుండి అతి సహజంగా వారసత్వాన్ని తీసుకోవాలి. ఏమంటారంటే - బాబా, యోగం కుదరడం లేదు, మాయ వికర్మలు చేయిస్తుంది. తండ్రి అర్థం చేయిస్తారు - పిల్లలూ, ఒకవేళ వికర్మలు చేసినట్లయితే చాలా పురుషార్థం చేయాల్సి ఉంటుంది. మాయ దేహాభిమానంలోకి తీసుకువచ్చి తప్పుడు పనులు చేయిస్తుంది. తండ్రి అంటారు - పిల్లలూ, నా వారిగా అయి ఏ వికర్మలు చేయకండి. నాకైతే ఒక్క శివబాబా, ఇంకెవ్వరూ లేరు అని మీరు ప్రతిజ్ఞ చేసారు. ఏ విధంగానైతే కన్యకు నిశ్చితార్థం జరిగితే, పతి పట్ల ఎంత ప్రేమ ఏర్పడుతుంది. కావున అనంతమైన తండ్రి పట్ల ఎంతటి ప్రేమ ఉండాలి. మీ ప్రేమ ఎంత గుప్తమైనది. అది దైహికమైనది, ఇది ఆత్మికమైనది. అది అలవాటైపోయింది. దీనిని మీరు ఘడియ-ఘడియ మర్చిపోతారు ఎందుకంటే ఇది కొత్త విషయము. స్వయాన్ని ఆత్మగా భావిస్తూ తండ్రిని స్మృతి

చేయాలి. మీరు ఈశ్వరీయ సేవాధారులు. మీరు ఆత్మిక సేవాధారులు. మీరు యుద్ధ మైదానంలో నిలబడి ఉన్నారు. వస్తాదు అయిన బాబా కూడా నిలబడి ఉన్నారు. బాబా ఏమంటారంటే - మాయతో పూర్తిగా యుద్ధం చేయండి, దాని ద్వారా ఈ 5 వికారాలు ప్రవేశించనే ప్రవేశించకూడదు. బాబా, ఈ భూతం వచ్చింది అని రాస్తారు. బాబా అంటారు - ఈ భూతాలను పారద్రోలుతూ ఉండండి. ఇవైతే చివరి వరకు వస్తాయి, తుఫాన్లు ఇంకా జోరుగా వస్తాయి. అజ్ఞానంలో కూడా ఎప్పుడూ వచ్చి ఉండకపోవచ్చు, అవి కూడా వస్తాయి. మీరు అంటారు - వానప్రస్థంలో ఉండేవారము, ఎప్పుడూ ఆలోచనలు కూడా వచ్చేవి కావు. జ్ఞానంలోకి రావడంతో కామం యొక్క నషా వచ్చేసింది. స్వప్నాలు కూడా వస్తూ ఉంటాయి, ఇదేమిటి? ఇది అద్భుతమైన జ్ఞానము. కొందరు తికమకపడి వదిలేస్తారు కూడా. బాబా చెప్తారు - తుఫానులు చాలా వస్తాయి. ఎంతగా బలశాలిగా అవుతారో, మాయ అంతగా వెంటాడుతుంది, అందుకే మహావీరులుగా అయి స్థిరంగా ఉండాలి. బాబా స్మృతిలో ఉండాలి. కర్మలలోకి రాకూడదు. కర్మలలోకి రావడంతో వికర్మలుగా అవుతాయి. చాలా పురుషార్థం చేయాలి, చెడు అలవాట్లను తొలగించాలి. అవినాశీ సర్జన్ కు తెలుసు, ఈ బాబాకు కూడా తెలుసు. మాయ యొక్క అనేక రకాల విఘ్నాలు కలుగుతాయి. ఇక్కడ చాలా శుద్ధంగా అవ్వాలి. మనం సూర్యవంశీయులుగా అవ్వాలని కోరుకుంటారు, అటువంటప్పుడు యోగ్యులుగా అవ్వాల్సి ఉంటుంది. ఇది రాజయోగము, ప్రజాయోగము కాదు. కావున పురుషార్థం చేసి రాజ్యాన్ని తీసుకోవాలి. మీరు యుక్తిగా, గుప్త రీతిలో ఎక్కడికైనా వెళ్ళవచ్చు. మేము దుఃఖం నుండి విముక్తులుగా అవ్వడానికి ఎవరిని స్మృతి చేయాలి అనేది మాకు చెప్పండి అని అడగండి. భారత్ యొక్క ప్రాచీన యోగము అని అంటారు, అదేమిటి? మేము రాజులుగా అవ్వడానికి మీరు మాకు రాజయోగాన్ని నేర్పించగలరా? ఇలా-ఇలా మాట్లాడుతూ జ్ఞానంలోకి తీసుకురావాలి. మీరు ఎటువంటి సాహసాన్ని చూపించాలంటే ఒక్క విషయముతోనే వారి బుద్ధి స్వీకరించేదిగా అయిపోవాలి. యుక్తిగా నడుచుకునేవారు కావాలి, అప్పుడు బాబా అడుగుతారు - అంత సేవాధారులుగా అయ్యారా? చాలా జాగ్రత్త వహించాల్సి ఉంటుంది. ఈ సమయంలో ప్రపంచం చాలా అశుద్ధంగా ఉంది. ఇది కూడా ఒక కథనే. ద్రౌపది వెనుక కీచకులు పడినట్లు... అందుకే బాబా అంటారు - చాలా జాగ్రత్తగా ఉండాలి. ముఖ్యమైన విషయము రాజయోగానికి సంబంధించినది. ఎవరికైనా ఏమని అర్థం చేయించాలంటే - రాజయోగాన్ని నేర్పించింది తండ్రి, పేరేమో కొడుకుది వేసారు అని. రెండవ విషయము - గీతా భగవంతుడు శివుడే, వారి ద్వారా స్వర్గ వారసత్వం లభిస్తుందని నిరూపించండి. అర్థం చేయించే యుక్తి కావాలి.

మీ సేవ ఆత్మికమైనది. ఆ సమాజ సేవ కూడా భౌతికమైనదే చేస్తారు. అది దైహిక సమాజము. ఇది ఆత్మిక సమాజము. ఆత్మకు ఇంజెక్షన్ ఇవ్వడం జరుగుతుంది, అందుకే జ్ఞాన అంజనాన్ని సద్గురువు ఇచ్చారు... అని అంటారు. ఇప్పుడు ఆత్మ జ్యోతి ఆరిపోయి ఉంది. మనుష్యులు మరణించినప్పుడు దీపాన్ని వెలిగిస్తారు. ఆత్మ అంధకారంలోకి వెళ్తుందని భావిస్తారు. తప్పకుండా అనంతమైన అంధకారముంది. అర్ధకల్పం నూనె పడలేదు. ఆత్మ జ్యోతి ఆరిపోయింది. ఇప్పుడు జ్ఞానమనే తైలం పడడంతో ప్రకాశం వస్తుంది. నన్నొక్కరినే స్మృతి చేయండి అని ఇప్పుడు తండ్రి పిల్లలకు చెప్తున్నారు. ఇలా శ్రీకృష్ణుడైతే అనలేరు. ఆత్మలమైన మనం సోదరులము, తండ్రి నుండి వారసత్వాన్ని తీసుకుంటున్నాము. అచ్ఛా - మనం ఎంత సమయం స్మృతిలో ఉంటాము - ఈ చార్టును పెట్టడం మంచిది. ప్రాక్టీస్ చేస్తూ-చేస్తూ మళ్ళీ ఆ అవస్థ పక్కా అయిపోతుంది. ఈ యుక్తి మంచిది, సేవ కూడా చేస్తూ ఉండండి. చార్టును కూడా పెట్టండి, అప్పుడు ఉన్నతిని పొందుతూ ఉంటారు. అచ్ఛా!

మధురాతి-మధురమైన ఆత్మిక పిల్లలకు మాత-పిత బాప్ దాదాల ప్రియస్మృతులు మరియు గుడ్ మార్నింగ్. ఆత్మిక పిల్లలకు ఆత్మిక తండ్రి నమస్తే.

ధారణ కొరకు ముఖ్య సారము:-

1. ఏ భూతము లోపల ప్రవేశించకూడదు, ఈ విషయంలో జాగ్రత్త వహించాలి. ఎప్పుడూ మాయ తుఫానులలో తికమకపడకూడదు. చెడు అలవాట్లను తొలగించాలి.

2. స్మృతి చార్టును పెట్టాలి, దానితో పాటు ఆత్మిక సేవాధారిగా అయి ఆత్మలకు జ్ఞానము యొక్క ఇంజెక్షన్ ను వేయాలి.

వరదానము:- ఏ కార్యము చేస్తున్నా సదా హృదయ సింహాసనాధికారిగా ఉండే నిశ్చింతా చక్రవర్తి భవ

ఎవరైతే సదా బాప్ దాదాకు హృదయ సింహాసనాధికారిగా ఉంటారో, వారు నిశ్చింతా చక్రవర్తిగా అవుతారు ఎందుకంటే ఈ సింహాసనం యొక్క విశేషత ఏమిటంటే - ఎవరైతే సింహాసనాధికారిగా ఉంటారో, వారు అన్ని విషయాలలో నిశ్చింతగా ఉంటారు. ఏ విధంగానైతే ఈరోజుల్లో కూడా ఒక్కొక్క చోటుకు విశేషంగా

ఏదో ఒక నవీనత, విశేషత లభించి ఉంది, కావున హృదయ సింహాసనం యొక్క విశేషత ఏమిటంటే - చింత రాలేదు. హృదయ సింహాసనానికి వరదానం లభించి ఉంది, అందుకే ఏ కార్యం చేస్తున్నా సదా హృదయ సింహాసనాధికారిగా ఉండండి.

స్లోగన్:- మొదటి నంబరు తీసుకోవాలంటే స్నేహము మరియు సహయోగముతో పాటు శక్తి రూపాన్ని ధారణ చేయండి.